ప్రజల సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వం : సీపీఎం

ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు(ఎం), మార్చి 28 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సీపీఎం జిల్లా నాయకుడు దాసరి పాండు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం తాసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి బునాదిగాని కాల్వ ద్వారా గోదావరి జలాలు అందించాలని, పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి భిక్షం, నాయకులు గోవర్ధన్, సత్తయ్య, సత్యనారాయణరెడ్డి, శ్రీశైలం, మల్లయ్య, చంద్రకళ, పాపయ్య, బుగ్గయ్య, రాములు పాల్గొన్నారు.

రైతులను అణిచివేస్తే తిరుగుబాటు తప్పదు

ఆలేరు టౌన్, మార్చి 28 : పంజాబ్‌లో రైతులను అణిచివేస్తే కేంద్ర ప్రభుత్వంపై, ఆ రాష్ట్ర ఆప్ ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని రైల్వే గేటు వద్ద శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పంజాబ్‌లో రైతులు చేస్తున్న ఉద్యమాన్ని ఆప్ ప్రభుత్వం, మోదీ సర్కారు కలిసి అణిచివేతకు పాల్పడుతున్నాయని విమర్శించారు. రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తే తిరుబాటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు ఇక్కిరి సహదేవ్, మామిడాల సోమయ్య, రాజయ్య, రాఘవ రెడ్డి, పద్మ, సుదర్శన్, కొమురయ్య, వెంకటేశ్, స్వామి, గోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మురళి, సుధాకర్ పాల్గొన్నారు.

కొలనుపాకలో చలివేంద్రం ప్రారంభం

కొలనుపాకలో చలివేంద్రం ప్రారంభించిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్

ఆలేరు రూరల్, మార్చి 28 : బాటసారుల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొలనుపాకలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగ స్వామి, నాయకులు అన్ రెడ్డి రఘుపతిరెడ్డి, అంజయ్య, మల్లేశ్, మురళి, భానుచందర్, ఉప్పలయ్య, కాలేందర్, అంజయ్య, నరేందర్, కొండల్ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

మోత్కూరు, మార్చి 28 : రంజాన్ మాసం పురస్కరించుకొని పట్టణంలోని ఏ నూర్ మసీదులో నాయకులు బద్దం నాగార్జున్‌రెడ్డి ముస్లింలకు శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముస్లింలు ఎండీ ఖలీల్, ఎండీ ఇబ్రహీం, జానీపాషా, శారీరుద్దీన్, జహంగీర్‌పాషా, అవీర్, అబ్బాస్ సలీం పాలొన్నారు.

భూదాన్ పోచంపల్లి : మండలంలోని దేశ్ముఖి గ్రామంలో గల విజ్ఞాన్ యూనివర్సిటీలో శుక్రవారం సాయంత్రం ముస్లిం విద్యార్థులు, అధ్యాపకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ 20 ఏండ్ల నుంచి వేలాది మంది ముస్లిం విద్యార్థులకు ఉపవాస దీక్ష ప్రారంభం, ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటాం : గోపాల్‌రెడ్డి

నాగిరెడ్డి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుర్రంపోడ్, మార్చి 28 : బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మేకల నాగిరెడ్డి మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి మాట్లాడారు. నాయకులు కూనూరు సైదిరెడ్డి, యాదయ్య, జగదీశ్వర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి ఉన్నారు.

రూ.1.20లక్షలకు త్రిపురారం సంత వేలం

త్రిపురారం, మార్చి 28 : మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే కూరగాయల సంతను త్రిపురారానికి చెందిన కల్వకుంట్ల వెంకటేశ్వర్లు రూ.1,20,500కు ఏడాది పాటు నిర్వహించేందుకు గాను వేలంలో దక్కించుకున్నట్లు ఎంపీఓ సుధీర్‌కుమార్ శుక్రవారం తెలిపారు. వేలంలో మొత్తం 45 మంది పాల్గొన్నట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : పట్టణ కేంద్రంలోని పశువుల సంత వేలాన్ని శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో అధికారులు నిర్వహించారు. పట్టణానికి చెందిన దూదిమెట్ల శ్రీనివాసులు రూ. 51లక్షలకు పశువుల సంత వేలాన్ని పాడి కైవసం చేసుకున్నారు. అదేవిధంగా తై బజారును వడ్డెపల్లి నాగరాజు రూ. 2.17లక్షలకు పాడి దక్కించుకున్నట్లు ఎంపీఓ సుధాకర్ తెలిపారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి సుబారుద్దీన్ ఉన్నారు.

నాటుసారా పట్టివేత

చండూరు, మార్చి 28 : మండలంలోని దోనిపాముల గ్రామ శివారులో శుక్రవారం ఉదయం 8:30 గంటలకు పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా లెంకలపల్లి నుంచి దోనిపాముల వైపు స్కూటీపై వస్తున్న మర్రిగూడ మండలం భీమ్లాతండా(దామెరభీమనపల్లి)కు చెందిన రామవత్ సురేశ్‌ను తనిఖీ చేయగా.. అతడి వద్ద 10లీటర్ల నాటుసారా లభించింది. సురేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినది

చప్పిడి అంజిరెడ్డి, S/o.చప్పిడి నర్సిరెడ్డి, H.No.ఎం.4-35, జిల్లెడుచెల్క-అంకిరెడ్డిగూడెం గ్రామం, చౌటుప్పల్ మండలం, జిల్లా యాదాద్రి భువనగిరి నా యొక్క ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.1501/1996, Sy No.236&237, Plot No.86(200.00 yards) 19.3.2025 రోజున ఇంటి నుండి చౌటుప్పల్‌కు ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినవారు సంప్ర||7386881257.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	చౌటుప్పల్ : 9182777638

మహిళా ఆరోగ్య రక్షణకు కృషి చేయాలి • కలెక్టర్ ఇలా త్రిపాఠి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 28 : భావితరాల భవిష్యత్ గర్భిణులపై ఆధారపడి ఉందని, వైద్య, స్త్రీశిశు సంరక్షణ శాఖలు వారి రక్షణకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గుడిపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆయా శాఖల ఆధ్వర్యంలో షాష్టికాహారం, వైద్య చికిత్సపై శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలో రక్తహీనత, మాతా, శిశు మరణాలు, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు వంటివి ఉన్నాయని, వీటిపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు దవాఖానల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలుంటాయని, క్షేత్ర స్థాయిలో పనిచేసే వైద్య సేవలు అందించాలని అదేశించారు. దేవరకొండ ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ మహిళపై దాడుల చేస్తే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణవేణి, డాక్టర్ రాజేశ్, ఎంపీడీఓ పద్మ, తాసీల్దార్ మధుహాసిని పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన గుడిపల్లి మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కలెక్టర్‌ను విన్నవించారు. పోలీసు సేవలు దూరంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా తాసీల్దార్ కార్యాలయంలో పూర్తి స్థాయి ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని కోరారు.

వేములపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

మాడ్గులపల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న రైతు సంఘం నాయకులు

కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : రాంరెడ్డి

వేములపల్లి, మార్చి 28 : కేంద్ర ప్రభుత్వం గతంలో రైతు సంఘాలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వాయి రాంరెడ్డి అన్నారు. రైతులపై పంజాబ్ పోలీసుల అణచివేతకు నిరసనగా ఆల్ ఇండియా కిసాన్‌మోర్చా పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం దొడ్డి దారిన సమీకృత మార్కెట్ చట్టాన్ని తీసుకొచ్చి కార్పొరేట్ కంపెనీలకు వ్యవసాయాన్ని అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన్, నాయకులు చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి, రెమడాల భిక్షం, వడ్డెగాని సైదులు, అనిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడ(మాడ్గులపల్లి) : కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో రైతు సంఘం మండలాధ్యక్షుడు దేవిరెడ్డి మల్లారెడ్డి, నాయకుల రొండి శ్రీనివాస్, పుల్లెంల శ్రీకర్, వెంకటాచారి, బత్తుల శైలేంద్ర, పద్మ, సరస్వతి, రమాదేవి, కన్నయ్య, సీతాంరారెడ్డి, భిక్షం, లక్ష్మయ్య, కోటిరెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : పంజాబ్‌లో రైతుల నిరసనపై పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, నాయకులు గుండు నగేశ్, కోటి, శంకర్, పవన్, రాములు, శాంతమ్మ, రాములమ్మ, సుధారాణి, అనెమ్మ, లింగుస్వామి పాల్గొన్నారు.

ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలి : ఆర్డీఓ అశోక్‌రెడ్డి

వ్యవసాయ మార్కెట్‌లో అధికారులకు సూచనలు చేస్తున్న నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి

శాలిగౌరారం, మార్చి 28 : రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని నల్లగొండ ఆర్డీఓ యారాల అశోక్‌రెడ్డి సూచించారు. శాలిగౌరారం మార్కెట్ యార్డులో త్వరలో కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్న నేపథ్యంలో శుక్రవారం ఆయన స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట తాసీల్దార్ యాదగిరి, మార్కెట్ కార్యదర్శి చిన్నా నాయక్, పీఏసీఎస్ సీఈఓ నిమ్మల అంజనేయులుగౌడ్ ఉన్నారు.

పెండింగ్ డీఏలను ప్రకటించాలి : టీఎస్‌యూటీఎఫ్

మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి

రామగిరి, మార్చి 28 : ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన 4 పెండింగ్ డీఏలను తక్షణమే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నల్లగొండలోని యూటీఎఫ్ భవనంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణ, నాయకులు నలపరాజు వెంకన్న, నర్రా శేఖర్‌రెడ్డి, సైదులు, వేదశ్రీ పాల్గొన్నారు.

లింగస్వామికి ప్రకృతిరత్న అవార్డు

శాలిగౌరారం, మార్చి 28 : మండలంలోని జాలోనిగూడెం గ్రామానికి చెందిన యువరైతు చీమల లింగస్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి ప్రకృతిరత్న ఉగాది పురస్కారం అందుకున్నారు. ఆంధ్రాలోని ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో మంగళవారం నిర్వహించిన సదస్సులో విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు రఘురాం, రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణ ఆథారిటీ చైర్మన్ శావల దేవదత్ పద్మశ్రీ అవార్డు గ్రహిత వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా లింగస్వామి పురస్కారాన్ని అందుకున్నారు.

ఉద్యోగ విరమణ సహజం

శాలిగౌరారం, మార్చి 28 : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజం అని తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న పద్మ ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందనున్న నేపథ్యంలో శుక్రవారం ఆమెను సన్మానించి మాట్లాడారు. తిరుమలగిరి ఎంపీడీఓ లాజర్, ఎంఈఓ సైదులు, డీటీ వరప్రసాద్ ఉన్నారు.

పాస్టర్ మృతికి సంతాపంగా నిరసన

రామగిరి, మార్చి 28 : ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి జిల్లా కొవ్వూరులో హత్యకు గురైన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి సంతాపంగా నల్లగొండలోని ఎంజీఠయూ వద్ద శుక్రవారం విద్యార్థులు నిరసన తెలిపారు. దోషులను శిక్షించాలని ప్రదర్శించారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి, మార్చి 28 : తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నల్లగొండ జిల్లా 7వ మహాసభ పోస్టర్‌ను శుక్రవారం పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. నల్లగొండలోని ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏప్రిల్ 12న మహాసభలకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుండె రవి, రెవల్లి యాదయ్య, నరసింహ పాల్గొన్నారు.

నల్లగొండలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, మార్చి 28 : పట్టణంలో నేడు ప్రభుత్వ ఆసుపత్రి, సతీశ్‌నగర్, అన్సారీ కాలనీ, డాక్టర్స్ కాలనీ ఏరియాలో 11కేవీ లైన్ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏడీఈ వేణుగోపాల్‌చార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

గ్రంథాలయంలో అన్నదానం

మిర్యాలగూడటౌన్, మార్చి 28 : స్థానిక లయన్స్‌క్లబ్, రైస్‌మిల్లర్స్ సహకారంతో పట్టణంలోని మేరెడ్డి స్మారక గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు. పందిరి దివ్య, రామకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానానికి సహకరించిన పందిరి రవీందర్,శ్రీదేవి దంపతులను లయన్స్ క్లబ్ నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ పట్టణాధ్యక్షుడు యనగండ్ల లింగయ్య, ట్రెజరర్ బీఎం నాయుడు, కేఎన్ ప్రసాద్, సత్యనారాయణ, ముక్కపాటి వెంకటేశ్వర్లు, రావయభాస్కర, ఏచూరి మురారి, భాగ్యలక్ష్మి, కోలసైదులు, లయన్‌సింగ్ రాంబాబు, క్యామ వెంకటేశం, కర్ర రాంబాబు పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

మిర్యాలగూడ రూరల్, మార్చి 28 : ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను రూరల్ పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని తక్కెళ్లపహాడ్ గ్రామ శివారు పాలేరు వాగు నుంచి ఇసుక నింపుకొని మిర్యాలగూడ పట్టణానికి తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు తక్కెళ్లపహాడ్ గ్రామ శివారులో రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన చెరుకుపల్లి రాంబాబు, గుండుగుంట్ల నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీఓ యాదగిరి

చండూరు, మార్చి 28 : వేసవిలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ యాదగిరి అన్నారు. చండూరు మండలంలోని నెర్మట, కొండాపురం గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శించి పల్లె ప్రకృతి వనం, నర్సరీలు, డంపింగ్ యార్డ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి, కొండాపురం గ్రామంలో మంచినీటి బోరు కాలిపోవడంతో తాసీల్దార్ దశరథకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 90 శాతం రాయితీ

హాలియా, మార్చి 28 : ఈ నెల 31లోగా ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన వారికి 2023-24 వరకు ఉన్న పన్నులో 90 శాతం వడ్డీ మాఫీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీఓఆర్టీ నంబర్ 154 ద్వారా వన్ టైం సెటిల్‌మెంట్ పథకం కింద 2023-24 వరకు ఉన్న ప్రధాన బకాయిలు, 10 శాతం వడ్డీని ఒకేసారి చెల్లిస్తే 90 శాతం వడ్డీ రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'అవయవదాన బిల్లు ఆమోదం హర్షనీయం'

మిర్యాలగూడటౌన్, మార్చి 28 : వైద్య రంగంలో ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న మానవ అవయవ మార్పిడికి దోహదపడే అవయవదానం బిల్లు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఆమోదం తెలుపడంపై పట్టణానికి చెందిన సామాజికవేత్త మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు హర్షం వ్యక్త చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ బిల్లుతో పాటు అవయవదానం చేసిన వారికి ప్రభుత్వం గౌరవ లాంఛనాలతో అంత్యక్రియలు ఏర్పాటు చేయాలని కోరారు. ఆ కుటుంబం పేదది అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదనంగా కేటాయించాలన్నారు. ఇప్పటికే ఈ విషయాలపై ఆరోగ్యశాఖ మంత్రి, సీఎంకు లేఖ రాసినట్లు పేర్కొన్నారు.

నిరుపేద ముస్లింలకు తోఫా పంపిణీ

త్రిపురారం, మార్చి 28 : రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆరీఫాబేగం మండలంలోని 8 మంది పేద ముస్లింలకు తోఫా అందించారు. కార్యక్రమంలో ఎంపీఓ సుధీర్‌కుమార్, సూపరింటెండెంట్ నాగేందర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, ముడిమల్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గెజిటెడ్ లెక్చరర్‌గా నర్రా ప్రవీణ్ రెడ్డి

నార్కట్‌పల్లి, మార్చి 28 : పట్టణానికి చెందిన చెందిన కవి, రచయిత, తెలుగు సాహిత్య పరిశోధకుడు డాక్టర్ నర్రా ప్రవీణ్ రెడ్డి ప్రభుత్వ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించాడు. డీజీపీఎస్సీ ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో ఆయన ఈ ఉద్యోగానికి ఎంపికైనట్లు శుక్రవారం తెలిపారు. పలువురు కవులు ఆయనను అభినందించారు.

పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

• సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు

ఆలేరు టౌన్, మార్చి 28 : పట్టణంలోని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ద్వారకానగర్ కాలనీలో శుక్రవారం సీపీఎం ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో వందలాది మంది పేదలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్థలం లేని పేదలకు స్థలాలు, స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆలేరు రెవెన్యూ డివిజన్, 100 పడకల ఆసుపత్రి, గంధమల్ల రిజర్వాయర్ నుంచి సాగునీరు, తాగునీరు, ఆలేరు పెద్దవాగు వెడల్పు, అండర్ పాస్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, నాయకులు ఎంఏ ఇక్బాల్, దూపటి వెంకటేశ్, జూకంటి పౌల్, చెన్న రాజేశ్, రమేశ్, బాలరాజు, యాదగిరి, నరేశ్, మహేశ్, అజయ్, పరశురాములు, విప్లవకుమార్, ప్రసాద్, స్వరూప, చంద్రకళ, మంజుల, అనిత, చంద్రశేఖర్, సత్యరాజయ్య, గణేశ్, శంకరయ్య, నరేందర్, భాగ్యమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

'పాదయాత్రను విజయవంతం చేయాలి'

పాదయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరి అర్బన్, మార్చి 28 : మండలంలోని మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం నుంచి వచ్చే నెల 12న బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని యూత్ విభాగం రాష్ట్ర నాయకుడు వల్లమల్ల కృష్ణ, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ అన్నారు. పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాదయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ కొండగుట్ట నుంచి యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం వరకు ఏప్రిల్ 12నుంచి 15 వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పాదయాత్ర ప